# బేరం

-కొట్టి రామారావు

నారాయణ మేష్టారికి ఇద్దరమ్మాయిలు- వాణి, రమ. పేరుకు తగ్గట్టుగానే వాణి చదువుల సరస్వతి. ఎంతో కష్టపడి తమకు చదువు చెప్పించిన తండ్రికి తోడుగా తనూ బి.ఇడి.గా స్థిరమైన ఉద్యోగంలో చేరింది. డి.ఎస్.సి.లో సెలక్టయి, పోస్టింగూ దగ్గరలోనే వచ్చింది తన 'వికలాంగుల కోటా'లో. పోలియోతో ఒక కాలు కురచవడంతో కర్ర సాయంతోనే నడవాలి. స్కూలుకి నెలవారీగా మాట్లాడుకుని రిక్షాలో వెళ్లి వస్తున్నది. చిన్నమ్మాయి రమ బి.ఎస్‌సి. కంప్యూటర్స్ ఫైనలియర్‌లో ఉన్నది. చాలా చురుకైనది, అందమైనదీను.

నారాయణ మేష్టారికి మగపిల్లలయినా, ఆడపిల్లలయినా వాణీ, రమలే. తండ్రి నుంచి సంక్రమించిన ఆ పెంకుటిల్లే ఆయన యావదాస్తి. సర్వీసు ఇంకా రెండు సంవత్సరాలు ఉంది. తాను రిటైరయ్యే లోపు వాణీకి పెళ్లి, రమకు ఉద్యోగం దొరికితే ఆయన జన్మ ధన్యమైనట్లే. పెన్షన్ డబ్బులతో కాలక్షేపం చేయవచ్చు.

వాణీకి ఉద్యోగం వచ్చినప్పటి నుంచి పెళ్లి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తన స్నేహితుడు సత్యనారాయణ రెండో కొడుకు హైదరాబాదులో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్టు తెలుసుకుని ఈ విషయం కదిపాడు.

"నాదేం ఉంది నారాయణా! అబ్బాయి వప్పుకుంటే మిగతా విషయాలు మాట్లాడదాం."

"అమ్మయ్య, నువ్వా మాట అన్నావు, నాకు అదే చాలు" అని నారాయణ సంతృప్తిగా నిట్టూర్చాడు.

సత్యనారాయణ రెండో కొడుకు కిశోర్ వచ్చినట్టు తెలిసి నారాయణ స్వయంగా కిశోర్‌తోనే ఈ విషయం ప్రస్తావించాడు.

వీళ్లిద్దర్నీ వదిలి సత్యనారాయణ ప్రక్కకు తప్పుకున్నాడు.

"మీ అమ్మాయి వాణిని చేసుకోవడానికి నాకు అంగీకారమే. కట్నం ఎంతిస్తారు?"

"మా తర్వాత వచ్చేదంతా వాళ్లిద్దరిదే కదా నాయనా!"

"అదలా ఉంచండి. మీ అమ్మాయికున్న 'ఇబ్బంది'నీ దృష్టిలో పెట్టుకోండి. కనీసం లక్ష రూపాయలివ్వాలి. ఈ సంగతి ఆలోచించుకుని నాకు రేపు చెప్పండి."

నారాయణ విచారంగా తిరిగి వచ్చాడు. తన చిన్న కూతురు రమతో ఈ కట్నం విషయం చర్చించాడు.

"నాన్నగారూ, మీరంత డబ్బు ఇవ్వగలరా?" అని ప్రశ్నించింది రమ.

"నా పి.ఎఫ్., ఇతరత్రా దాచుకున్నవాటితో పాటు

## కళాప్రియ నానీలు

దేవుళ్ళకు
పెట్రోలు ఖర్చులేదు!
వాహనాలన్నీ
పశుపక్ష్యాదులే కదా?!

జైలంటే!
సామాన్యులకు పరేషాన్
రాజకీయ నాయకులకు
ఫ్యాషన్!!

గ్రంథాలయాలా?
వాగ్దేవీ నిలయాలే!
జ్ఞానజ్యోతులు వెలిగే
దేవాలయాలు!!

సాగర తీరాన
సైకత శిల్పాలు!
శిల్పి కళానైపుణ్యానికి
సాక్ష్యాలు!!

సినీతారల
వస్త్ర వి(స)న్యాసం!
పిల్లల షెడ్డీల్లాంటి
మిడ్డీలతో దర్శనం!!

రోడ్డున పడింది
బాల్యం!
ఏరుకుంటోంది భవిష్యత్తును
చెత్త కుండీల వద్ద!!

-కళాప్రియ

కొంత అప్పుచేసి ఇవ్వగలను. కానీ, తర్వాత నీకు ఏమిచ్చి పెళ్లిచేయగలను?" అని బాధపడ్డాడు నారాయణ.

"నా సంగతి వదిలెయ్యండి నాన్నగారూ. ముందు అక్క సంగతి ముఖ్యం కదా. ఇంకా నా చదువు పూర్త వ్వాలి. నా క్వాలిఫికేషన్ బట్టి ఏదో ఒక ఉద్యోగం తప్పక వస్తుంది. అప్పుడు నా పెళ్లి సమస్యను నేనే పరిష్కరించుకుంటాను" అంది రమ.

"ఎంత మంచి మనసమ్మా నీది. నువ్విచ్చిన ఈ భరోసాతో అక్క పెళ్లి చేసేద్దాం, రేపే నిశ్చయ తాంబూలాలు పుచ్చుకుందాం" అన్నాడు నారాయణ.

❖ ❖ ❖

పెళ్లి ముహూర్తం నిర్ణయమయింది.

రేపు పెళ్లనగా కిశోర్ నారాయణ గారి ఇంటికి వచ్చాడు.

"మాష్టారూ, మీతో కొంచెం మాట్లాడాలి" అన్నాడు కిశోర్.

ఇద్దరూ గదిలో ఒక గంట మాట్లాడుకున్నాక కిశోర్ వెళ్లిపోయాడు. నారాయణ స్థాణువులా కూర్చుండి పోయాడు. ఆ గదిలోకి వచ్చింది రమ.

"ఏమిటి నాన్నా విషయం?" అని తండ్రిని ఆరా తీసింది.

"... ... ..."

నారాయణ ముఖం వెలవెల పోయింది. నోట మాట రావడంలేదు. కూడపలుక్కుని నెమ్మదిగా విషయం చెప్పాడు.

"వాణిని పెళ్లి చేసుకోవాలంటే కొన్ని షరతులు పెట్టాడమ్మా కిశోర్. కట్నం సొమ్ము ముందే ఇచ్చె య్యాలట. అలాగే వాణితో పాటు నిన్నూ తను చేసు కుంటాడట. దానికి అంగీకరిస్తేనే వాణితో తన పెళ్లి అని తేల్చి చెప్పాడమ్మా" కంట నీరు పెట్టుకున్నాడు నారాయణ.

దీంతో కంగుతింది రమ. అలా ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. కొద్దిసేపటి తరువాత ఒక నిర్ణ యానికి వచ్చినట్టు, "వప్పుకోండి నాన్నా" అంది రమ స్థిరంగా.

బిత్తరపోయిన నారాయణకు రమ ఏమి మాట్లాడు తుందో అర్థంకాలేదు. కానీ చిన్న కూతురు రమ తెలితేటల మీద ఆయన నమ్మకం మెండు. ఆమె అభి ప్రాయలకు ఆయన ఎంతో విలువ ఇస్తారు. ఆమేరకు కిశోర్ షరతులు అంగీకరించడానికి ఆయన సిద్ధ పడ్డారు.

❖ ❖ ❖

మగపెళ్లివారు తరలివచ్చారు.

పీటల మీదకి వస్తూ, "రమని పెళ్లికూతుర్ని చెయ్యలేదేం" అని పంతుల్ని ప్రశ్నించాడు కిశోర్.

"ముందు వాణితో పెళ్లి అయ్యాకే రమకి చెయ్యా లని శాస్త్రం చెబుతోంది" పంతులు సమాధానం చెప్పాడు.

కిశోర్ పెళ్లి వాణితో జరిగిపోయింది. "ఇక రమని తీసుకురండి" అని తొందర చేశాడు కిశోర్.

"ఇదిగో వస్తున్నాం" అంటూ బేడీలతో పెళ్లిమంది రంలోకి వచ్చాడు పోలీసు ఇన్‌స్పెక్టర్.

ఊహించని సంఘటనకు నివ్వెరపోయి ఏమీ పాలుపోక దొంగచూపులు చూస్తుండిపోయాడు కిశోర్.

"కిశోర్, నీ బేరం సంగతంతా రమ చెప్పింది. ఇది చట్ట విరుద్ధం. నిన్ను అదుపులోకి తీసుకుం టున్నాం" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

చేసేది లేక కాళ్లబేరానికి వచ్చాడు కిశోర్.

"బుద్ధి గడ్డితిని అలా ప్రవర్తించాను. వారి అశక్త తను ఆసరా చేసుకుని ఇద్దరినీ పెళ్లాడాలని చూశాను. నాది ముమ్మాటికీ తప్పే. తొలి తప్పుగా మన్నించి వదిలే యండి" అని ప్రాధేయపడ్డాడు.

"రమ ఒప్పుకుంటే నిన్ను వదిలేస్తాం" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"బావా, మా అశక్తతను ఆసరా చేసుకుని మాపై అధికారం చలాయించాలని చూశావు. నీ గురించి నేను ఆరాతీస్తే మంచివాడివేనని తెలిసింది. నీ బుద్ధి పెడదారి పట్టి ఇలా ప్రవర్తించావు. ఇకనైనా మా అక్కను బాగా చూసుకో. ఏదైనా పొరపాటు చేసినా, అక్కతో గొడవ పడ్డా సాక్ష్యాలేమీ లేకుండా నిన్ను జైలుకు పంపగలను. సాటివారిని ఆదుకోవాలే కాని, వారిపై స్వారీ చేసే ప్రయత్నం చేయొద్దు. జరిగింది ఇంతటితో మర్చిపోయి ఇకముందు బాగుంటావని ఆశిస్తున్నాను" అంది.

రమ తెలివితేటలు, ధైర్యం, యుక్తికి బంధువులంతా అభినందనలు తెలిపారు. ఇదే మరొకరైతే రభస సృష్టించేవారు. సంబంధం తెగతెంపులు చేసుకునేవారు. రమ యుక్తిగా కిశోర్ పొరపాటును తెలుసుకునేలా చేసింది. ఇకమీదట ఎటువంటి పొరపాటుకు తావివ్వ కుండా జాగ్రత్తగా కాపురం చేసుకోమని బంధువులంతా దీవించి వెళ్లిపోయారు. ■